క్లుప్తంగా

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు నిలిపివేత

బేల: మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డు పరిధిలోని అగర్వాల్ జిన్నింగ్ మిల్లులో శనివారం నుంచి సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు జైనథ్ మార్కెట్ కమిటీ కార్యదర్శి కాంబ్లే మధుకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి నిల్వలు, గింజల నిల్వలు ఎక్కువ ఉన్నందున నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. మళ్లీ పునఃప్రారంభంపై ప్రకటన చేస్తామన్నారు. రైతులు గమనించి సహకరించాలని కోరారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పోటే శోభాబాయి అధ్యక్షతన శనివారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీడీవో పుష్పలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజాపాలన కార్యక్రమంలో బిజీగా ఉన్నందున వాయిదా వేయడం జరిగిందన్నారు.

కార్యవర్గం ఎన్నిక

బజార్‌హత్నూర్: టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు స్వామి అధ్యక్షతన శుక్రవారం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా భగత్ బాపురావ్, ప్రధాన కార్యదర్శిగా రాజేందర్, ఉపాధ్యక్షుడిగా జ్ఞానేశ్వర్, లక్ష్మీ, కోశాధికారిగా మనోజ్, కార్యదర్శులుగా అష్రఫ్, సోనేరావ్, సుకుమార్, గంగామణి, మల్లయ్య, సోషల్ మీడియా కన్వీనర్‌గా అశ్విన్, జీవన్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

బోథ్: బోథ్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. బోథ్ నియోజవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా మార్చాలని కోరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, బూర్గుల మల్లేష్, నల్ల శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బోథ్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పట్నాపూర్ సర్పంచ్ పంద్రం సుగుణ అన్నారు. శుక్రవారం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచార రథం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అయుష్మాన్ భారత్, జన ఆరోగ్య యోజన, జన్‌ధన్ యోజన, పీఎం సురక్ష బీమా యోజన పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ అధికారి రవి కుమార్, నరేశ్, సెక్రెటరీ మిథున్, వైద్యులు ప్రియాంక, కవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ

ఆదిలాబాద్‌రూరల్: ఇటీవల హత్యయత్నానికి గురై తీవ్రంగా గాయపడిన మావల గ్రామానికి చెందిన దళిత యువకుడు వంశీని మాల సంక్షేమ సంఘం నాయకులు పరామర్శించారు. శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాల సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న, నాయకులు శ్రీనివాస్, దేవిదాస్, శశికాంత్, ప్రశాంత్, సుదర్శన్, దేవిదాస్ ఉన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ

సిరికొండ: మండలంలోని కోసు పటేల్‌గూడలో పిల్లలు చదువుకునేందుకు పాఠశాల లేకపోవడంతో చిన్న కొట్టంలో చదువుకుంటున్నారు. విషయం తెలుసుకున్న అభినవ్ సర్దార్ ఫౌండేషన్ సంస్థ గ్రామంలో పాఠశాల భవనం నిర్మాణానికి ముందుకు వచ్చింది. శుక్రవారం గ్రామంలో భవన నిర్మాణానికి సంస్థ ఫౌండర్ అభినవ్ సర్దార్, సభ్యులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీవాణి, గ్రామ పటేల్ కోసురావు, యాదవ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజాపాలన గ్రామసభలు

నేరడిగొండ: మండలంలోని బొందిడి, దర్బ తండా, బోరిగాం, బుద్దికొండ, లఖంపూర్(జి) గ్రామాల్లో శనివారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మణ్‌లు తెలిపారు. ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

అయ్యప్పస్వామి పల్లకి ఊరేగింపు

తాంసి: మండలంలోని గిరిగాం గ్రామంలో శుక్రవారం అయ్యప్పస్వామి పల్లకిని ఘనంగా ఊరేగించారు. గ్రామంలోని అయ్యప్పస్వామి సన్నిధానం నుంచి ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉత్సవమూర్తిని ఉంచి ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో గురుస్వాములు రాజన్న, ప్రసాద్, నరేశ్‌రెడ్డి, పోచ్చారెడ్డి, గంగారం, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

నేరడిగొండ: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం మండలంలోని బందంరేగడి, గుత్పాల, కిష్టాపూర్, యాపల్‌గూడ, రాజుర, ఇస్పూర్ గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ సంతోష్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో శోభన, డిప్యూటీ తహశీల్దార్ జగదీశ్వరి పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని చింతలబోరి, బాబెర, దేవుల్ నాయక్‌తండా, నిగిని, పిప్పలధరి, పార్డి(కె) గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తులను తహసీల్దార్ సుభాష్ చందర్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎంపీవో జీవన్ రెడ్డిలు స్వీకరించారు. నోడల్ అధికారి డీఎస్‌వో కిరణ్ కుమార్ పర్యవేక్షించారు.

బేల: మండలంలోని మణియార్‌పూర్, డోప్టాల, గణేష్‌పూర్, గూడ, టాక్లీ, ఖార గ్రామాల్లో 984 కుటుంబాల నుంచి 520 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో మహేందర్‌కుమార్ తెలిపారు. ఎంపీపీ ఠాక్రే వనిత గంభీర్, తహసీల్దార్ సవాయ్‌సింగ్, ఎంపీవో సుమీర్‌హైమద్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండలంలోని బిక్కుతండా, మర్కగూడ, తుమ్మగూడ, మెండపల్లి గ్రామాల్లోని గ్రామసభలను ఇంద్రవెల్లి ప్రత్యేకాధికారి రాథోడ్ రవీందర్ పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో పుష్పలత, ఎంపీవో సంతోష్ పాల్గొన్నారు.

తాంసి: మండలంలోని అందర్‌బంద్, కైరిగూడ, అంతర్గాం, గోముత్రి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో శ్రీనివాస్, జెడ్పీటీసీ సుధాకర్, డిప్యూటీ తహసీల్దార్ హరిదాస్, ఎంపీవో వినోద్ పాల్గొన్నారు.

నార్నూర్: నార్నూర్ మండలంలోని భీంపూర్, బేతాల్‌గూడ, నాగల్‌కొండ, మారెప్పాగూడ, గాదిగూడ మండలంలోని ఆర్జుని, సాంగ్వి, బొడ్డిగూడ, రుప్పాపూర్ గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారి రాథోడ్ గణేశ్, సూపరిటెండెంట్ గంగాసింగ్, తహసీల్దార్ జాడి రాజలింగు, విజయనందం, ఎంపీడీవో రామేశ్వర్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండలంలోని కామగిరి, దాబా(కె), ముఖరా(కె), దాబా(బి), దర్మంపూరి, బావోజిపేట్ గ్రామాల్లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ తుకారాం, ఎంపీడీవో రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: ప్రజాపాలనలో భాగంగా రెండో రోజు శుక్రవారం మండలంలోని బూర్నూర్, యశ్వంత్‌గూడ, పెద్ద మలేబోరిగామా, చించుఘాట్, మామిడిగూడ, జంబుల్‌ధరి గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావ్, తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఎంపీవో ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.


బోథ్: దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీవో సుశీల్‌రెడ్డి


ఇంద్రవెల్లి: బిక్కుతండాలో..


తాంసి: మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్


నార్నూర్: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు


ఆదిలాబాద్‌రూరల్: దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలు


ఇచ్చోడ: ముఖరా(కె)లో..


బేల: డోప్టాలలో..

ఆధార్ అవస్థలు..



గుడిహత్నూర్: మండల కేంద్రంలోని ఆధార్ కేంద్రంలో ఆధార్ వివరాలు సరి చేసుకునేందుకు ప్రజలు బారులు తీరారు. శుక్రవారం మండలవాసులే కాకుండా ఇంద్రవెల్లి నుంచి పెద్ద ఎత్తున ప్రజలు రావడంతో ఆధార్ కేంద్రం కిక్కిరిసింది. గంటల తరబడి క్యూలో నిలబడి అవస్థలు పడ్డారు. అధికారులు స్పందించి ఆదనంగా మరో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతీ కుటుంబం నుంచి దరఖాస్తు స్వీకరించాలి

తాంసి: ప్రతీ కుటుంబం నుంచి దరఖాస్తులు స్వీకరించాలని డీఆర్‌డీవో కిషన్ సూచించారు. శుక్రవారం మండలంలోని సావర్గాం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజు, మండల ప్రత్యేకాధికారి సీపీవో వెంకట రమణ, తహసీల్దార్ లక్ష్మి, సర్పంచ్ భారత్, ఎంపీవో సుధీర్ రెడ్డి, ఏవో రవీందర్ పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్: మాజీ మంత్రి పడాల భూమన్నను జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో శుక్రవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ, సామాజిక పరిస్థితులపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆదినాథ్, కౌన్సిలర్లు ఆకుల ప్రవీణ్, కృష్ణ యాదవ్, లాలా మున్నా, ధోని జ్యోతి పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో నడిపించాలి

తలమడుగు: సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సహకార సంఘ చైర్మన్ దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని కుచులాపూర్, తలమడుగు, సుంకిడి, ఉండం, ఉమ్రీ, బరంపూర్ గ్రామాల రైతులకు అందుబాటులో ఎరువులు, శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులు విక్రయించేందుకు గోదాంలు ఏర్పాటు చేయాలని సూచించారు. త్వరలో బరంపూర్‌లో పెట్రోల్ పంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే సుంకిడి గ్రామంలో సూపర్‌మార్కెట్ కొనసాగించడం జరుగుతుందని దాన్ని లాభాల బాటలో నడిపించాలన్నారు. తీసుకున్న రుణాలను త్వరగా చెల్లించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో శ్రీనివాస్, సిబ్బంది సాగర్, శ్రీనివాస్, భీంరావు, తదితరులు పాల్గొన్నారు.


రుణాల ఫైల్‌ను పరిశీలిస్తున్న చైర్మన్, సీఈవో

'శౌర్య దివస్' విజయవంతం చేయండి

ఇంద్రవెల్లి: అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జనవరి 1న నిర్వహించే భీమా కోరేగావ్ శౌర్య దివస్‌ను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు వాగ్మారే భీంరావ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జబాడే దాదాసాహెబ్, సోన్‌కాంబ్లే మనోహర్, సూర్యవంశీ ఉదవ్, కామరాజ్, భవలే సత్యానంద్, కాంబ్లే సునీల్, దత్త, పెందోర్ అంకుష్, వావల్‌కర్ శివాజీ, కాంబ్లే బాబారావ్, మోరే దిలిప్, మస్కే రాజువర్ధన్, నాగరాజ్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: ఆదిలాబాద్ పట్టణంలోని కైలాస్‌నగర్‌లో జనవరి 1న నిర్వహించే శౌర్య దివస్‌ను విజయవంతం చేయాలని ఉట్నూర్ అంబేద్కర్ అసోసియేషన్ మండల ఉపాధ్యక్షుడు కాంబ్లే ప్రజ్ఞశీల్ కోరారు. శుక్రవారం ఉట్నూర్ ఐబీ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరించారు. అమరవీరులకు గౌరవ వందన, ప్రముఖ గాయకులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది కొమ్ము విజయ్, మాల సంక్షేమ సంఘ నాయకులు బొంకంటి సుభాశ్, దావుల రమేశ్, సుభాశ్, హకీం, వాగ్మారే భీంరావు, ఉదవ్, సూర్యవంశీ, దాదా సాహెబ్ జాబాడే పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దుప్పట్లు పంపిణీ

బోథ్: సోనాలకు చెందిన పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గాజుల పోతన్న ఆధ్వర్యంలో వృద్ధులకు స్వెటర్లు, దుప్పట్లు శుక్రవారం పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమేశ్ బత్తుల, ఉపాధ్యక్షుడు తుమ్మ శ్రీధర్, కార్యదర్శి అమృత్ రావు పాటిల్, కొల్లూరి అనిల్, అధ్యక్షుడు అమ్రే సాయికిట్టు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆదిలాబాద్: మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్ కోరారు. శుక్రవారం ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో కార్యాలయంలో డిపో మేనేజర్ కల్పనకు వినతిపత్రం అందజేశారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో బస్సులు కిక్కిరిసిపోతున్నాయని, విద్యార్థులు సరైన సమయానికి పాఠశాలలు, కళాశాలలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. సామర్థ్యానికి మించి ప్రయాణం చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఆయన వెంట ఏబీవీపీ నాయకులు అరుణ్, మహేష్, ఉదయ్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు అందించాలి

కైలాస్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందించాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమందర్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని వెంకట్రావుపేట, శాంతినగర్, కైలాస్‌నగర్‌లోని ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాలన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు అందుబాటులో ఉండి అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు, తదితరులు పాల్గొన్నారు.


దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రేమేందర్

'ప్రజాపాలన' నిరంతర ప్రక్రియ

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్‌రూరల్: ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని దొంగచింత, బీర్సాయిపేట, సాలెవాడ (బి), చెరువుగూడ, హీరాపూర్(జె), కుమ్మరితండా గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. బీర్సాయిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని దరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలించారు. ఎవరూ కూడా తొందరపడొద్దని దరఖాస్తుల స్వీకరణ నిరంతరం కొనసాగుతుందన్నారు. ప్రజలు అధికారులకు సహకరించాలన్నారు. ఆయా గ్రామాల్లో ఎంపీడీవో తిరుమల, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీవో మహేశ్‌లు పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తు ఫారాలను నింపి అధికారులకు అందించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు అంకవ్వ, జుగాదిరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాజుర గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోథ్ నియోజకవర్గంలో మారుమూల మండలాలు ఉన్నాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవతో దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా పరిశీలన అనంతరం తీసుకోవాలన్నారు. అంతకుముందు ప్రజాపాలన దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

బజార్‌హత్నూర్: గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం, మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానన్నారు. అంతకు ముందు మండల కేంద్రానికి సమీపంలోని ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి ఆదర్శ పాఠశాల, కొత్తపల్లి గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య, ఎంపీపీ అజాడే జయశ్రీ, ఎంపీడీవో రాథోడ్ రాధ, ప్యాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, రుక్మాన్‌సింగ్, పోరెడ్డి శ్రీనివాస్, లక్కం తిరుమల, మురళీమోహన్, ఈశ్వర్, గజానన్, విజయ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్: ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకనగర్, కొలిపుర కాలనీల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవగాహన కల్పించాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శైలజ, కౌన్సిలర్లు ఆకుల ప్రవీణ్, కృష్ణ యాదవ్, శైలజ రవి, లాలమున్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

ఆదిలాబాద్‌టౌన్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శిశు మందిర్‌లో శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో టీపీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలభోజు గోపికృష్ణ, ఆర్థిక కార్యదర్శి బచ్చువార్ నారాయణ, జిల్లా బాధ్యులు మనోజ్ రెడ్డి, బత్తుల గంగాధర్, ప్రకాష్, గోమంత్ రెడ్డి, యాదవ్ రావ్ పాల్గొన్నారు.


సమస్య అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

పాదయాత్ర చేయడం అభినందనీయం

ఇచ్చోడ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి కావాలని అయోధ్య వరకు పాదయాత్ర చేయడం అభినందనీయమని భజరంగ్‌దళ్ నాయకుడు పిల్లి నరేశ్ అన్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ నుంచి అయోధ్య పాదయాత్ర చేస్తున్న యువకుడు మాధవ్ మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా శుక్రవారం ఘన స్వాగతం పలికారు. మోదీ మళ్లీ ప్రధాన మంత్రి కావాలని దేశంలోని ప్రతిఒక్కరూ కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ కార్యకర్తలు గెడం నగేందర్, అక్కెనపల్లి రాజు, నాగేందర్, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాన మంత్రి కావాలని నిర్మల్ జిల్లా కుభీర్ నుంచి అయోధ్య వరకు ఈనెల 26న జాదవ్ మాధవ్ ప్రారంభించిన మహా పాదయాత్ర శుక్రవారం నేరడిగొండ మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు. మహా పాదయాత్ర విజయవంతం కావాలని కాంక్షించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సాబ్లే సంతోష్ సింగ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చొక్కపల్లి రాములు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి రమేశ్, క్రిష్ణ, పాల్గొన్నారు.


స్వాగతం పలుకుతున్న నాయకులు

ఏపీవోను సరెండర్ చేయాలి

- సర్వసభ్య సమావేశంలో సభ్యుల తీర్మానం
- ఐకేపీ ఏపీఎంకు నోటీసులు ఇవ్వాలని డిమాండ్

గుడిహత్నూర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ నాగర్గోజే భరత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులు పాల్గొని ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఉపాధిహామీ పథకం ఏపీవోగా ఉన్న సుభాషిణి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమెను సరెండర్ చేయాలని సభ్యులు తీర్మానించారు. అదే విధంగా ఐకేపీలో గతంలో జరిగిన రుణాల అవకతవకల్లో నష్టపోయిన ఆయాగ్రూపు సభ్యులకు నేటికీ న్యాయం జరగలేదని ఈవిషయంలో ఐకేపీ ఏపీఎంగా పని చేస్తున్న లీలారాణి సైతం నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమెకు సైతం షోకాజ్ నోటీసులు పంపించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మల్కాపూర్ గ్రామానికి మిషన్ భగీరథ నీరు అందడం లేదని జెడ్పీటీసీ బ్రహ్మానంద్ సభ దృష్టికి తీసుకొచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించడం లేదని శాంతాపూర్ సర్పంచ్ తిరుమల్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీడీవో బండి అరుణ, డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మీ, కోఆప్షన్ సభ్యుడు జమీర్, పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, సభ్యులు షగీర్, జ్ఞాను, అంకతి సవిత, కోవా తులసి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భరత్